



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 13 సెప్టెంబర్ 2025 పేజీలు 10


### నార్సింగిలో మూతపడ్డ

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్

- ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ మూన్నాళ్ల ముచ్చటేనా.?
- ప్రభుత్వ పథకాలను నిర్వీర్యం చేస్తున్న నార్సింగి మున్సిపల్ అధికారులు



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12) మహిళలు ఆర్థికంగా ఎదిగి ఎవరిపైన ఆధారపడకుండా స్వశక్తిగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. ఎంతో హంగు ఆర్భాటం చేస్తూ నార్సింగి మున్సిపాలిటీ ప్రధాన కూడలిలో నిత్యం రద్దీగా ఉండే ప్రదేశంలో ఇందిరా మహిళా శక్తి కాంటీన్ ను ప్రారంభించారు. ప్రారంభించి సంవత్సరం కూడా గడవకముందే మూతపడింది. మహిళా శక్తి క్యాంటీన్ మూత పడడానికి గల కారణాలు తెలుసుకొని వాటిని కొనసాగించవలసిన అధికారులు పట్టించుకోకపోవడం పై స్థానికులు మండిపడుతున్నారు. ఈ విషయాన్ని మహిళా సంఘాల వారిని అడగగా వారు తమ గోడుని వెళ్ళగక్కారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ. నార్సింగి మున్సిపల్ అధికారులు మహిళా శక్తి క్యాంటీన్ ను నడిపించాలి అని ఆసక్తి ఉన్నవారికి కాక . అధికారులకు నచ్చిన వారికి అప్పగించడం ఒక కారణమన్నారు. దీంతోపాటు క్యాంటీన్ నడపడానికి సవాలక్ష నియమాలు పెట్టడం వలన ఎవరు ముందుకు రావడంలేదని వెల్లడించారు. ఇలాంటి నిబంధనల కారణంగానే మహిళా సంఘాల సభ్యులు క్యాంటీన్ నిర్వహించలేకపోతున్నారని తెలిపారు. ప్రస్తుతం క్యాంటీన్ నిర్వహణను అప్పగించిన మహిళా గ్రూప్ సభ్యులకు కాక వేరే వారికి అప్పగిస్తే వారు క్యాంటీన్ నిర్వహణ చేపడతారన్నారు. ముఖ్యంగా క్యాంటీన్ నిర్వహణ చేపట్టేటప్పుడు పాత్రలను వ్యర్థాలను తొలగించడానికి పని వారిని పెట్టుకోకూడదని నిబంధనలు తొలగించాలని సూచించారు. మహిళా సంఘం సభ్యులు కూడా ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు నార్సింగి మున్సిపాలిటీ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ పై దృష్టి సారించి పునః ప్రారంభించాలని కోరుతున్నారు.

## దారి ఇలా... బడికి చేరేదెలా...

### చినుకు పడితే చిత్తడితో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12)ః మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు రహదారులతో పాటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు దారులు బాగులేక ఇబ్బందులు పడుతున్నారు.కనీసం వెళ్లే మార్గంలేక పాఠశాలకు వెళాల్లన్న బురదలో నుండి వెళ్ల వలసి వస్తుందని విద్యార్థులు తల్లి తండ్రులు వాపోతున్నారు. మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రాథమిక పాఠశాల ఆవరణ ముందు వర్షం నీరు మడుగుగా మరింది.దీంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు , ఉపాధ్యాయులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాకుండా మురుగు నీరు చేరడంతో దోమల బారిన పడి రోగాలు వచ్చె ఆస్కారం ఉందని సంబందిత అధికారులు వెంటనే స్పందించి పాఠశాల ఆవరణలో మట్టి వేయించాలని విద్యార్థుల తల్లి తండ్రులు కోరుతున్నారు.

### ఎన్ని ఇబ్బందులున్నా సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 12): బీఆర్ఎస్ పదే ళ్ల పాలన కారణంగా రాష్ట్రం అప్పుల కుప్పగా మారి ఖజానాపై ఆర్థిక భారం ఉన్నప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు కొనసాగిస్తూనే ఉందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొత్తూరు, నందిగామ మండలాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. అనారోగ్యం భారిన పడిన వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు ఆరోగ్య శ్రీ, సీఎం సహాయనిధి ద్వారా నిరంతరం ఆదుకుంటున్నామన్నారు. రెండు మండలాలకు సంబందించి 80 మంది లబ్దిదారులకు రూ. 24 లక్షల విలువైన చెక్కులను అందించడం జరిగిందన్నారు. ఇది నిరంతరంగా కొనసాగే ప్రక్రి యన్నారు. కాంగ్రెస్ అంటేనే పేదల పక్షపాతిగా పనిచేసే ప్రభుత్వమన్నారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. నిరుపేదలు అనారోగ్యానికి



గురైన సమయంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వానాకాలంలోనూ తప్పని నీటి తిప్పలు



**ధారూర్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12):** మండల పరిధిలోనినర్సాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ మంచినీరు గత వారం రోజులుగా సరిపడ రాక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.మిషన్ భగీరథ నీళ్ళు ఒక ఇంటికి నాలుగు బిందెలు మాత్రమే వస్తున్నాయని అవి సరిపోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో ఊరి చివరన ఉన్న చేతి పంపు వద్దనుండి నీటిని తీసుకు వస్తున్నామని చేతకాని ముసలివారు ఆ బోరింగ్‌ను కొట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

## ప్రతి ఫిర్యాదును స్వీకరించి న్యాయం చేయాలి : జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి



**కోట్ పల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబరు 12):** పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదును స్వీకరించి విచారణను వేగవంతం చేయాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కె, నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కోట్ పల్లి పోలీసు స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి మొదట పరిసరాలను ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీంను పరిశీలించారు. స్టేషన్ లో రోజువారిగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, బీట్ డ్యూటీ బుక్స్, తదితర రికార్డులను, కేసు డైరీలను ఇతర పరిపాలనా సంబంధిత పత్రాలు పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

మిగతా 3లో

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం



సమావేశమైన టీడబ్ల్యూజెఎఫ్ సభ్యులు

## - ముడిమ్యాల సొసైటీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి

మొయినాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12) : సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈనెల 26న కందుకూరు మండల కేంద్రంలోని శుభం కన్వెన్షన్ లో నిర్వహించ తలపెట్టిన టీడబ్ల్యూ జెఎఫ్ జిల్లా మహాసభల గురించి శుక్రవారం మొయినాబాద్ మున్సిపాలిటి కేంద్రంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు టిడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు, ఆయా మండలాల పాత్రికేయులు ఆయనతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ముడిమ్యాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంలో తగిన కృషి చేస్తానని చెప్పారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పాత్రికేయుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ప్రభుత్వానికి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేయడంలో పాత్రికేయులు 24 గంటలు పని చేస్తారని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం తగిన కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు శేరిబాయి గణేష్, వి. శ్రీనివాస్ చారి, టిడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు చేగూరి రాజు, ఉపాధ్యక్షులు జయచందర్, పాత్రికేయులు మాడిశెట్టి రాజశేఖర్, సున్నపు ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# శంకర్‌పల్లిలో భారీ దారి దోపిడీ

**-హుస్సేన్పూర్ వద్ద వ్యాపరి కారును వెంబడించి 40 లక్షలు దోచికెళ్లిన వైనం -ప్రమాదవశత్తు దొంగలబండి బోల్తా -దొంగలించిన డబ్బులు తీసుకొని దొంగల పరార్**

శంకర్పల్లి మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 12)కారును వెంబడించి, కత్తులతో బెదిరించి వ్యాపారి వద్ద రూపాయలు 40 లక్షలు దొంగలించిన సంఘటన శంకరపల్లి మండలం హుస్సేన్ పూర్ వద్ద చోటుచేసుకుంది. శంకర్పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కు చెందిన రాకేష్

అగర్వాల్ తన వ్యాపార లావాదేవీలకు సంబంధించిన 40 లక్షల రూపాయలను వికారాబాద్ వెళ్లి తన యొక్క కస్టమర్ దగ్గర నుంచి తీసుకుని రావాల్సిందిగా రాకేష్ అగర్వాల్ వద్ద పనిచేసే ఇద్దరు వ్యక్తులను మధ్యాహ్నం సుమారు 12:30... 1:00 సమయంలో వికారాబాద్ నుంచి 40 లక్షలు డబ్బులు తీసుకొని రావాసిందిగా సాయిబాబా, మణి వ్యక్తులను పంపారు.వారు డబ్బులను తీసుకొని కారులో నగరానికి తిరుగు ప్రయాణమయ్యారు. అయితే మధ్యాహ్నం సుమారు ఒకటిన్నర గంటల ప్రాంతంలో శంకరపల్లి మండలం పరిధిలోని హుస్సేన్పూర్ గ్రామ శివారు వారిని వెనకనుంచి అనుసరిస్తూ నలుగురు గుర్తు వ్యక్తులు .. షిఫ్ట్ డిజైర్ వాహనంలో వెంబడించి హుస్సేన్ పూర్ గ్రామ శివారులో నిర్మానుషమైన ప్రాంతంలో వాహనాన్ని అడ్డగించి, ముగ్గురు వ్యక్తులు మొహాలు మాస్క్ ధరించి బాధితుల కార్ వద్దకు వచ్చి డ్రైవర్ కళ్ళలో కారం చెల్లి వెనుక సీటులో కూర్చున్న సాయిబాబా అనే వ్యక్తి ని అద్దం పగలగొట్టి రాయితో దాడి చేసినాడు.. అతనిని గాయపరిచి డ్రైవర్ను కూడా గాయపరిచి 40 లక్షల రూపాయలు గల బ్యాగును రాబరీ చేసి తీసుకెళ్లారు. అయితే అలా పారిపోతున్న క్రమంలో నాలుగు కిలో మీటర్లు దాటిన తర్వాత కొత్తపల్లి గ్రామ శివారులో నేరస్తుల కారు అదుపుతప్పి పక్కనే ఉన్న కల్వర్టుకు ఢీ కొట్టి బోల్తా పడింది. వెంటనే నేరస్థులు కారులో నుంచి బయటకు వచ్చి కారును అక్కడే వదిలి డబ్బు తీసుకొని పారిపోయారు. కారు బోల్తా పడిన శబ్దం రావడంతో చుట్టుపక్కల ఇళ్లలో ఉన్న ప్రజలు సంఘటనా స్థలంలో గుమిగూడారు. దీనితో



స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంకర్పల్లి పోలీసులు నార్సింగ్ ఏసిపి రమణ గౌడ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. విచారణ లో భాగంగా క్లూస్ టైమ్ ఫింగర్ ప్రింట్స్ మరియు డాగ్స్ స్క్వేర్ సహాయంతో సాక్షాదారాలు సేకరించారు. సిసిఎస్ మరియు %oశో% బృందాల సహాయంతో నేరస్తులను పట్టుకునేందుకు పోలీసులు 4 బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు. బోల్తా పడిన స్తాలాన్ని పరిశీలించగా దానిలో నేరస్తులకు సంబంధించిన కొన్ని వస్తువులను మరియు కొంత నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే పూర్తిగా సంఘటనను పరిశీలించిన తర్వాత, నేరస్తులు బాధితులను వికారాబాద్ నుంచి పథకం ప్రకారం వెంబడించినట్లుగా ఉందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు శంకరపల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## మహెూన్నత మార్క్సిస్టు పార్టీ నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి :జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



తుర్కయంజాల్, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 12 ) :దేశంలో ప్రజాతంత్ర హక్కుల కోసం,లౌకిక విలువల కోసం జీవితాంతం పరితపించిన ప్రజాస్వామికవాది సీతారాం ఏచూరి అని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు.శుక్రవారం సీపీఎం పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో రాగన్నగూడ పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ కార్యదర్శి డి. కిషన్ అధ్యక్షతన కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమంను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ సంఘంలో చేరి అధ్యయనం – పోరాటం నినాదాన్ని ఆచరించి దేశమే గర్వించదగిన నేతగా ఎదిగిన మహెూన్నత మార్క్సిస్టు పార్టీ నాయకుడు సీతారాం ఏచూరి అని అన్నారు.విద్యార్థి నాయకుడిగా ఉంటూ ఆనాటి దేశ ప్రధానిగా ఉన్న ఇందిరా గాంధీ ముందు నిల్చొని జె.ఎన్.యు వైస్ ఛాన్సలర్ పదవికి రాజీనామా చేయాలని రాసిన లేఖను చదివి వినిపించన తీరును చూస్తే తన ధైర్య సాహసాలను తెలియజేస్తుంది.విద్యార్థి నాయకుడిగా ప్రస్థానాన్ని ప్రారంభించి భారత కమ్యునిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శిగా ఎదిగిన మహా మేధావినీ దేశం కోల్పోయింది అని అన్నారు.తన కోసం కుటుంబంకోసం కాకుండా నిరంతరం పేద,అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి పరితపించిన విప్లవ పోరాట యోధుడు.ప్రపంచమే గర్వించదగిన నేత సీతారాం. ఈ దేశ జాతి పతాకం గౌరవించే విధానం గురించి మీరు మాకు నేర్పుతార పతాకం మా గుండెల్లో ఉంది అంటూ పార్లమెంట్ సాక్షిగా మాట్లాడిన మాటలు మరువలేనివి.కుల,మతం ప్రాతిపాదికన దేశాన్ని పాలించే పాలకులు చిల్చుతున్న తీరును ఎండగడుతూ కులానికి మతానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తూ లౌకిక ప్రజాస్వామ్య విలువల కోసం పార్లమెంటును ఆయుధంగా మలుచుకున్న మార్క్సిస్టు మేధావి.ఉత్తమ పార్లమెంటరీయన్ నాయకుడు అధ్యయనం చేసిన ప్రతి విషయాన్ని ప్రజా ఉద్యమాలకు పదును పెట్టి ప్రజా బాహుళ్యానికి వ్యక్తపరచడంలో మార్క్సిస్టు నేత మహా నేర్పరి. తన మేధస్సు ఆలోచనలు మహెూన్నతమైనవి అని కొనియాడారు.తమ ఆలోచన విధానాన్ని ఆశయ సాధనకు విద్యార్థులు యువత ముందుకు తీసుకెళ్లాలి అని అన్నారు. విద్యార్థి దశ నుంచే పోరాట తత్వాన్ని నేర్చుకొని చివరి శ్వాస వరకు అదే పోరాట పటిమను కనబర్చిన మార్క్సిస్టు పార్టీ నేత సీతారాం ఏచూరి అని అన్నారు. సిపిఎం పార్టీ శ్రేణులు సీతారాం ఏచూరి స్ఫూర్తి తీసుకొని ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇ.నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కేవై ప్రణయ్, బి.శంకర్, సీపీఎం తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, జె. ఆశీర్వాదం, ఐ.భాస్కర్, కె శ్రీరామ్ మూర్తి, కె.శారద, కే.వెంకటకృష్ణ, బి.మాల్యాద్రి, పి. శ్రీను, ఐ.కృష్ణ, నర్సింహ, మాధవరెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు యం.శ్రీకాంత్, అరుణ్ తరంగ్, వి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దోమ యాదయ్య గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ కి చేసిన సేవలు మరువలేనివి

**- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:12): మండల పరిధిలోని ఎది ర గ్రామానికి చెందిన దోమ యాదయ్య గౌడ్ సంవత్స రికం శుక్ర వారం నాడు జరిగిన కార్యక్రమంలో పాల్గొని వారికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్. అనంతరం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ యాదయ్య గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ కి ఎనలేని సేవలు చేశారు అని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. వారి కుటుంబానికి అన్ని విధా లుగా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బరోషానిచారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, నటరాజ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇటా గణేశ్, మండల పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్, మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మిది గడ్డ బాబు రావు, మాజీ జడ్పీటిసి బంగారు రాములు, మాజీ ఎం పి టి సి రాములు, కొండి యాదయ్య, వర్కాల శివరాజ్, అంకం పాండు, అంకం శేకర్, ఎది ర ఎం పి టి సి ప్రమోద్ రావు, మండల యూత్ అధ్యక్షుడు ధీమా గణేశ్, గుఱ్ఱం పల్లి లింగాన్ని నర్సింలు, రావి ర్యల జంగిర్, బ్యాగారి బిమయ్యా, ఆయా గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాతృదేవోభవ అనాధాశ్రమానికి సబితమ్మ అండ... అనాధలకు కొత్త ఆశ

**"ఎమ్మెల్యే సబితా రెడ్డి అనాధ ఆశ్రమా భవనానికి ఒక నెల వేతనం అందించుట"**





బాలాపూర్ మేజర్ న్యూస్(సెప్టెంబర్12):మహేశ్వరం నియోజకవర్గంలోని మాతృదేవోభవ అనాధాశ్రమంలో 150 మంది అనాధల కోసం నిర్మిస్తున్న సొంత భవనంపై ఆశాజనక పరిణామం చోటుచేసుకుంది. ఆశ్రమ బాధ్యులు చేసిన ఎమ్మెల్యేలు ఒక్క నెల వేతనం అందిస్తే, అనాధలకు సొంత గూడు కల నెరవేరుతుంది అనే విన్నపం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, ఆ వీడియో నేరుగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి చేరింది.వెంటనే స్పందించిన సబితమ్మ తన కుమారుడు కౌశిక్ రెడ్డిని ఆశ్రమానికి పంపించారు. శుక్రవారం ఆశ్రమానికి చేరుకున్న కౌశిక్ రెడ్డి అక్కడి చిన్నారులతో మమేకమై, వారి సమస్యలను విన్నారు. అనంతరం భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించి మా నుండి పూర్తి మద్దతు ఉంటుందినీ తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో మాజీమంత్రి సబితమ్మ స్వయంగా ఆశ్రమానికి విచ్చేసి, తన ఒక్క నెల వేతనాన్ని అందజేస్తారని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి భావోద్వేగానికి లోనై అనాధల కళ్లలో వెలుగులు నింపుతున్న సబితమ్మ కి మా ప్రత్యేక ధన్యవాదాలు. తెలంగాణలోని 119 మంది ఎమ్మెల్యేలు ఒక్క నెల వేతనం అందిస్తే, ఈ అనాధల గూడు కల త్వరగా నిజమవుతుందిని ఆకాంక్ష ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఎం సి బి ఆర్ ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, ఎం ఎం సి అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, నాదర్గుల్, బడంగ్‌పేట్, మీర్ పేట్, బాలాపూర్ ప్రాంతాల బిఆర్ఎస్ నాయకులు, కుమార్, భాస్కర్ రెడ్డి, కార్యకర్తలు, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.అనాధల కోసం సబితమ్మ తీసుకున్న ఈ నిర్ణయం, వారి జీవితాల్లో కొత్త ఆశను నింపిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ప్రతి ఫిర్యాదును స్వీకరించి న్యాయం చేయాలి

## : జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి

*మొదటిపేజీ తరువాయి...*

పోలీసు స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పోలీసు స్టేషన్‌లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు. ఏ విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. రాత్రి వేళ్ళలో దొంగతనాలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలన్నారు. ఎవరైనా 100 కు కాల్ రాగానే వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిష్కరించాలన్నారు. సైబర్ నేరాలు, మహిళలపై జరిగే నేరాలను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అదేశించారు. ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా సైబర్ నేరాలను ఆత్మహత్యలను, రోడ్డు ప్రమాదలను గణనీయంగా తగ్గించవచ్చని అయన సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు తీర్చాలన్నారు. ప్రజా పిర్యాదులతో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలన్నారు యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ తనిఖీ వ్యవస్థలో పారదర్శకతను జవాబుదారీతనాన్ని పెంచడానికి దోహద పడుతుందన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున సిబ్బంది శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ధారూర్ సిఐ రాఘురాములు, ఎస్సై శైలజ, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



## కీసరలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన....

# తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలు కందాడి జ్యోత్స్న

**కీసర, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 11,)** తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలు కందాడి జ్యోత్స్న శివారెడ్డి కీసర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల ను సందర్శించారు. పర్యటన లో మౌలిక సదుపా యాలు, పారిశుధ్యం, వంటగది సౌక ర్యాలు, తరగతి గది వాతావర ణం, పౌష్టిక ఆహార సదుపా యాలను తనిఖీ చేసారు. మరియు విద్యా ప్రమాణాలను పరిశీలించారు. పాఠశాలసి బ్బంది, విద్యార్థులతో నేరుగా మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంఈఓ జమదగ్ని, ప్రధానో పాధ్యాయులు వంగేటి రాంరెడ్డి, ఉపాద్యాయులు పాల్గొన్నారు.





## బషీరాబాద్ మండల కేంద్రంలో మండల స్థాయి

# ప్రాథమిక ప్రాథమిక ఉన్నంత టిఎల్ఎం మేలా....

బషీరాబాద్ ,మేజర్ న్యూస్( సెప్టెంబర్ 12): బషీరాబాద్ మండల స్థాయి ప్రాథమిక, ప్రాథమిక ఉన్నంత టీఎంఎల్ మేళ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎంపీడీవో తిరుమల స్వామి, విద్యాధికారి డి.రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు శ్లోకాస్ట్ లో కాస్ట్ మెటీరియల్ ద్వారా తెలుగు ఇంగ్లీష్ గణితం విఎస్ అంశాలపై విద్యార్థులకు ఎలా పరిచయం చేయాలన్న విషయంపై ఉపాధ్యాయులందరూ కలిసి జిల్లా అధికారుల పిలుపుమేరకు టిఎల్ఎం మేల నిర్వహించడం జరుగుతుందన్నారు.బషీరాబాద్ మండలం కేంద్రంలో ఉన్నటువంటి విద్య వ్యవస్థ ఎలా ఉందో చూపించడానికి ఈ మేళ అనేది ఎంతో గా ఉపయోగపడుతుంది అన్నారు.మొత్తం కొత్తతరం ఉపాధ్యాయులు యువత ఉండడంతో మనకి ఈ అవకాశం చాలా మెరుగుపరచడంలో దోహదపడుతుందన్నారు. నూతన పరిజ్ఞానం నూతన ఉత్సవంతో ఆనందంగా అనిపించింది అయితే ఇక్కడ మేళలో నిర్వహించినటువంటి పదిమందిని ఉపాధ్యాయ బృందాన్ని జిల్లా స్థాయి మేళ కు పంపడం జరుగుతుంది. జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో కూడా బషీరాబాద్ మండల సత్తా చాటడం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యాధికారి డి



రాములు, కాంప్లెక్స్ హెచ్ఎం ఎండి షరీఫ్, పి ఆర్ టి యు అధ్యక్షులు నర్సింహారెడ్డి యుటిఎఫ్ అధ్యక్షులు వెంకటప్ప కార్యదర్శులు రవీందర్, ఆర్పీలు, ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్

# పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయండి

## వికారాబాద్ మాజీ మెతుకు ఆనంద్



**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సూచించారు. శుక్రవారం వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లిలోని బిఆర్ఎస్ భవన్ (బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం)లో వికారాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మరియు సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగళ్ళ అశోక్, జనరల్ సెక్రెటరీ శివకుమార్, మైనార్టీ విభాగం అధ్యక్షులు గయాజ్, ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు శ్రీనివాస్, సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్, నాయకులు మల్లికార్జున్ మరియు మండలంలోని గ్రామాల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# వర్షానికి కొట్టుకుపోయిన మట్టి రోడ్డు



**చేవెళ్ల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12):**
గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చేవెళ్ల మండల పరిధిలోని ఘూనాపూర్ గ్రామం నుంచి వడ్డెర బస్తీకి వెళ్లే మట్టి రోడ్డు మార్గం పూర్తిగా కొట్టుకుపోవడంతో వడ్డెర బస్తీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వడ్డెర బస్తీకి ఒకేదారి ఉండడంతో ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. గత ప్రభుత్వంలో వడ్డెర బస్తీకి వెళ్లేందుకు బ్రిడ్జి మంజూరైన ఇప్పటివరకు పనులు జరగకపోవడంతో ఘూనాపూర్ గ్రామంలో కొందరు దాతలు ముందుకొచ్చి వడ్డెర బస్తీకి వెళ్లేందుకు కల్వర్టు వద్ద పైపులు వేసి రాకపోకలు సాగింప చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మట్టి కొట్టుకుపోవడంతో బస్తీ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. గతంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టే కాంట్రాక్టర్ పనులు ప్రారంభించకపోవడంతో టెండర్ కూడా రద్దయింది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త టెండర్ చేపట్టి బ్రిడ్జి నిర్మించి వడ్డెర బస్తీ ప్రజల ఇబ్బందులను తొలగించాలని పలువురు వేడుకుంటున్నారు.

# పిఎసిఎస్ చైర్మన్‌కు పరామర్శ...

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12):** అస్వస్థతకు గురై వికారాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుల్కచర్ల సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్యను డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, కుల్కచర్ల మండలం ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ పరామర్శించారు. శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి మొగులయ్యతో మాట్లాడారు. త్వరగా కోలుకోవాలని, ధైర్యంగా ఉండాలని సూచించారు. అక్కడి వైద్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వారితో తెలిపారు.



# మేడ్చల్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల వేలం పాట

## సెప్టెంబర్ 16న ఎక్సైజ్ స్టేషన్‌లో మూడు ద్విచక్ర వాహనాల వేలం

**మేడ్చల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 12):**
మేడ్చల్ పట్టణంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన మూడు ద్విచక్ర వాహనాల వేలం పాట నిర్వహించనున్నట్లు శుక్రవారం ఓ ప్రకటనలో అధికారులు తెలిపారు. ఈ వేలం సెప్టెంబర్ 16, మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, మేడ్చల్‌లో జరగనుంది. ఈ వేలాన్ని ఎస్‌హెచ్ఓ నవనీత ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు అధికారులు వివరించారు. ఆసక్తి కలవారు నిర్ణీత సమయానికి హాజరై వేలంలో పాల్గొనాలని సూచించారు.

**స్థలం : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, మేడ్చల్.**

**సంప్రదించవలసిన నంబర్లు:** నవనీత, ఎస్‌హెచ్ఓ మేడ్చల్ – 8712658740, రాఘవేశ్వరరావు.. 9182819684, వెంకట్ రెడ్డి.. 7093755115

# ఫిజియోథెరపిస్టులు పేర్ల ముందు “డాక్టర్” పెట్టుకోవచ్చు

- వివాదంపై స్పష్టతనిచ్చిన డీజీహెచ్ఎస్
- తెలంగాణ ఫిజియోథెరపిస్టుల సంఘం సంతోషం వ్యక్తం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(సెప్టెంబర్,12):** ఫిజియోథెరపిస్టులు తమ పేర్ల ముందు “డాక్టర్” అనే ఉపసర్గను ఉపయోగించుకోవచ్చా అన్న వివాదంపై చివరికి స్పష్టత వచ్చింది. ఈ మేరకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్ఎస్) ప్రొఫెసర్ సునీత శర్మ సెప్టెంబర్ 10న అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల డీజీహెచ్ఎస్ కార్యాలయం విడుదల చేసిన ఒక సర్క్యులర్‌లో ఫిజియోథెరపిస్టులు “డాక్టర్” అనే బిరుదుకు అర్హులు కాదని పేర్కొనడంతో రంగంలో ఆందోళనలు ఉత్పన్నమయ్యాయి. పలువురు ఫిజియోథెరపిస్టులు, నిపుణులు ఈ లేఖలో లోపాలు ఉన్నాయని, సంబంధిత వర్గాల సలహా తీసుకోకుండానే నిర్ణయం తీసుకోవడం తప్పని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో డీజీహెచ్ఎస్ అధిపతి ప్రొఫెసర్ సునీత శర్మ మరో లేఖను విడుదల చేసి, ఫిజియోథెరపిస్టులు తమ పేర్ల ముందు “డాక్టర్” అని పెట్టుకోవచ్చని స్పష్టం చేశారు. తెలంగాణ ఫిజియోథెరపిస్టుల సంఘం నేతలు మాట్లాడుతూ – కొత్త ఉత్తర్వులతో వివాదం తొలగిపోయిందని, ఫిజియోథెరపీ రంగానికి ఇది గౌరవకరమైన నిర్ణయమని పేర్కొన్నారు. ఈ మేరకు మీడియా మాధ్యమాలలో ఫిజియోథెరపిస్టులపై వచ్చిన తప్పుదారితీసే వార్తలను సవరించాలని కూడా కోరారు.

# ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో విప్లవాత్మక మార్పులు




▶▶ విద్యార్థుల భవిష్యత్ ఏఐ తో ముడిపడి ఉంది

▶▶ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 12): కృత్రిమ మేథ (ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ )తో సమాజంలో విప్లవాత్మకమైన మార్పులు రాబోతున్నాయని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి, గిరిజన గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాల సంయుక్త ఆద్వర్యంలో ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌పై రెండు రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన జాతీయ స్థాయి సదస్సులో బాగంగా మొదటి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కరోనా సమయంలో వచ్చిన ఆన్‌లైన్ బోధన ద్వారా విద్యావిధానంలో గణనీయమైన మార్పులు సంబవించాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో విద్యార్థులు ఆర్టిఫీషియల్ ఇంటలీజెన్స్‌పై ఎక్కువ అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు సాంకేతిక రంగంపై పూర్తిగా పట్టు సాదించాలని సూచించారు. భారత దేశం దినదినాభివృద్ది చెందుతూనే ఉందని, ఏఐ కారణంగా ప్రపంచ దేశాల దృష్టంతా ప్రస్తుతం మన దేశంపై ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్ చాలా వరకు ఏఐతో ముడిపడి ఉందని, వారు తమ నైపుణ్యతను నిరూపించుకోవడానికి ఇలాంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం గురుకులాల రాష్ట్ర కోఆర్డినేటర్ నాగార్జున రావు మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఆసక్తి కలిగిన రంగాలలో ఉన్నతంగా రాణించాలని సూచించారు. కృత్రిమ మేథ అనేది కేవలం ఒక సబ్జెక్ట్ కాదని, అది ఒక విశ్వంతో సమానమన్నారు. విద్యార్థులు పట్టుదలతో శ్రమిస్తే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో తమ భవిష్యత్‌ను బంగారు మయంగా మార్చుకోవడంతో పాటు సమాజానికి మెరుగైన సేవలను అందించిన వారిగా పేరు గడిస్తారన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ చాన్సిలర్ జీఎన్ శ్రీనివాసన్ మాట్లాడుతూ ఇలాంటి సదస్సుల ద్వారా కృత్రిమ మేథ ప్రాముఖ్యత, అవశ్యకత గురించి విద్యార్థులు తెలుసుకునే అవకాశం ఉందన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఏఐపై పట్టు సాదించడం ద్వారా విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన వారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలల డిప్యూటి సెక్రటరీ డాక్టర్ కె వేణుగోపాల రావు, గిరిజన గురుకుల మహిళా డిగ్రీ , పిజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతా పోలె, షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కమల, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి




కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12): ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్, సిఐటియు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. కందుకూరు మండలం ఆశా వర్కర్ల మండల మహాసభ పాషా నరహరి స్మారక కేంద్రంలో సంఘం నాయకురాలు సరస్వతి అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామచందర్, శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.. సందర్భంగా మాట్లాడుతూ ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాల్ని నిర్వీర్యం చేస్తూ నాలుగు లేబర్ కోడ్ తీసుకొచ్చి హక్కులను కాలు రాసే పద్ధతుల్లో ఉందన్నారు. కార్మికులు నిరంతరం పోరాడుతున్న కార్మికులపై అనేక నిర్బంధాలు ప్రయోగిస్తూ కార్మికులని నడ్డి విరుస్తున్నారన్నారు. ఈ పరిణామాలు చూస్తుంటే కేంద్ర ప్రభుత్వానికి కార్మికుల పై ఉన్నటువంటి ప్రేమ ఎలాంటిదో అర్థం అవుతుందని పేర్కొన్నారు. ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న వారి కనీస వేతనాలు చట్టం అమలు కాకపోగా వారిని బానిసలుగా చూస్తూ అనేక రకాల వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకి 26 వేలు ఇస్తే తప్ప కుటుంబాలు బతకడం కష్టం అన్నారు. అట్లాంటి సందర్భంలో తొమ్మిది వేల రూపాయల వేతనంతో ఆశా కార్మికులు జీవితాలను వెల్లదీస్తూ నానా అవస్థలు పడుతున్నా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదన్నారు .నిత్యవసర సరుకులు ధరలు పెరుగుతుంటే ఇచ్చేటువంటి చాలీచాలని వేతనాలతో జీవితాలు వెళ్లడం కష్టంగా ఉందని ఆశ వర్కర్లకి కనీస వేతన చట్టం కింద 26 వేలు ఇవ్వాలని అలాగే విద్యారత కలిగినటువంటి ఆశా వర్కర్లను ఏఎన్ఎం గా ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ పని చేయటం లేదని పారతోషకాలు తగ్గించాలని వ్యతిరేకమైన విధానాన్ని వెనుక తీసుకోవాలని డిమాండ్ చేశారు. పారితోషకాలు తగ్గించకుండా గతంలో చెల్లించినట్లు మొత్తం డబ్బులు ప్రతినెల చివరినాటికి అకౌంట్లో వేయాలని అన్నారు.రానున్న కాలంలో ఆశ వర్కర్ల వేతనాల పెంపు కోసం ఉద్యమిస్తామన్నారు. ప్రమోషన్ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించడం కోసం సిఐటియు నాయకత్వం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని అప్పుడే డిమాండ్ల పరిష్కారం అవుతాయని సూచించారు. ఈ మహాసభ అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు .★★నూతన కమిటీ గౌరవ అధ్యక్షురాలుగా ఎం. సరస్వతి అధ్యక్షురాలుగా అండాలు, ఉపాధ్యక్షురాలు, ఐలమ్మ,సంధ్య,జ్యోతి. ప్రధాన కార్యదర్శి శ్రీలత, సహాయ కార్యదర్శి, కలమ్మ, రాధిక,మంజుల కోశాధికారిగా చైతన్య తో పాటు 15 మందితో కమిటీ ప్రకటించారు. ఈ మహాసభలో సిఐటియు మండల నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిసమాజ స్థాపనకు మహ్మద్ ప్రవక్త బోధనలు దిక్సూచి

## జహంగీర్‌పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి



కొత్తూర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12): శాంతి సమాజ స్థాపనకు మహ్మద్ ప్రవక్త బోధనలు దిక్సూచి అని, ఆయన చూపిన మార్గంలో ప్రజలంతా ముందుకు సాగాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. కొత్తూర్ మండలం హజ్రత్ జహంగీర్ పీర్ దర్గాలో శుక్రవారం కడప పీర్ భాయ్ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి సందర్భంగా ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలను మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబాకు దట్టిలను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ భక్తులు ఎంతోమంది సామాజిక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను స్వచ్ఛందంగా చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. మహమ్మద్ ప్రవక్త చూపిన ఆశయ సాధనలో సంవత్సరంలో ఒకనెల రంజాన్‌లో ఉపవాసం వుండాలనీ, తన సంపాదనలో ఒక వంతు అత్యంత పేదవారికి దానం చేయాలని మహ్మద్ ప్రవక్త బోధనలో ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి రోజు 5 పూటలు నమాజ్ భగవన్నామస్మరణం చేయాలని, ప్రాతఃకాలం, మిట్ట మధ్యాహ్నం, గోధూళివేళ, అసురసంధ్య, మరియు పడుకునేముందు ప్రార్థనలు చేసి ఇతరులకు ఆదర్శంగా ఉంటారని బోధనల్లో వివరించినట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ , యువజన కాంగ్రెస్ నాయకులు, మైనార్టీలు, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల టీఎల్ఎం మేళా

## ఆకట్టుకున్న వినూత్న ఆవిష్కరణలు




మహేశ్వరం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12):పాఠశాల సముదాయ కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయుల టిఎల్ ఎం మేళా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఆకట్టుకుంది. శుక్రవారం ఈ మేళాలో తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు స్వయంగా తయారు చేసిన సృజనాత్మక బోధన-అభ్యాస సాధనాలు (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్) ప్రదర్శించబడ్డాయి. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ..విద్యార్థుల్లో ఆసక్తిని పెంచేలా, అర్థవంతమైన అభ్యాసాన్ని కలిగించేలా రూపొందించిన గణితం, సైన్స్, తెలుగు, ఆంగ్ల భాషలు,తదితర విభాగాలకు సంబంధించిన వినూత్న ఎఫ్ఎల్ఎన్ టీఎల్ఎం లను ఉపాధ్యాయులు ప్రదర్శించారు.ఉపాధ్యాయుల సృజనాత్మకతను అభినందిస్తూ, ఇటువంటి మేళాలు విద్యార్థుల లోతైన అభ్యాసానికి తోడ్పడతాయని అన్నారు. ఉపాధ్యాయులు రూపొందించిన సాధనాలు తరగతి గదిలో బోధనను మరింత సులభం చేస్తాయని వారు పేర్కొన్నారు.ఉపాధ్యాయుల ప్రతిభ విద్యార్థుల భవిష్యత్తు కోస అనే నినాదంతో కాస్ట్-నో కాస్ట్ కాన్సెప్ట్ తో నిర్వహించిన ఈ మేళా కార్యాక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నాటారు. ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులు ఆసక్తిగా వీక్షించి ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జ్యూరీ కమిటీ నెంబర్లు శంకరయ్య,యాదయ్య,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాదిత కుటుంబాన్ని పరమార్శించి ఆర్థిక సాయం అందజేత



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12) : మండల పరిదిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన సర్ధార్ పాషా కుమారుడు జమీల్ పాషా గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ హైదరాబాద్‌లోని ఓవైసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శక్రవారం మృతి చెందారు. మృతి విషయ తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ వెంకట్‌ర్రాంరెడ్డి బాదిత కుటుంబన్ని పరమార్శించి వారికి మనోధైర్యాన్ని అందించారు. బాదిత కుటబానికి తమ వంతు సహకారంగా తలకొండపల్లి మండల కాంగ్రెస్ అద్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి అందజేసిన 6వేల రూపాయలు, శతాబ్ధి టౌన్షిప్ చైర్మెన్ కాసు శ్రీనివాస్‌రెడ్డి అందజేసిన 4వేల రూపాయలు బాదిత కుటుబానికి వెంకట్‌ర్రాంరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, రమేష్, శివాజీ, శ్రీనివాస్‌చారి తదితరులు పాల్గోన్నారు.

# బీసీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12)ః బీసీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పలనాటి యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఆవరణలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీసీలు జనాభాలో అధికంగా ఉన్న సమానమైన న్యాయమైన హక్కులు కల్పించాలన్నారు. బడ్జెట్‌లో బీసీ బంధును ప్రవేశపెట్టి నిధులు కేటాయించాలని, ఆర్థికపరంగా ఆదుకోవాలన్నారు. ప్రైవేట్ రంగంలో బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలని, ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్రం బీసీలకు, ఇతర వర్గాలకు ఇండ్లు మంజూరు చేసి, ఇంటికి రూ.10లక్షలు అందజేసి ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ప్రభులింగం, సీపీఐ మండల కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, బీసీ సంఘాల నాయకులు ఎం.సుధాకర్‌గౌడ్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, చేవెళ్ల నియోజకవర్గం బీసీ కన్వీనర్ పాడాటి వెంకటయ్య, కో-కన్వీనర్ జి.నర్సింలు, మొయినాబాద్ మండల సీపీఐ కార్యాదర్శి కె.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# మహిళలు ఆత్మవిశ్వాసంతో వ్యాపారవేత్తలుగా ఎదగాలి...

## జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12):** మహిళలు ఆత్మ విశ్వాసంతో వ్యాపారవేత్తలుగా ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వీ హబ్ ఆధ్వర్యంలో జిల్లా స్వయం సహాయక సంఘాలు, మహిళా పారిశ్రామికవేత్తలకు "ర్యాంప్ వుమెన్ అక్సెలేరేషన్ ప్రోగ్రాం" పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. బ్యాంకుల ద్వారా ప్రతి సంవత్సరం పెద్ద మొత్తంలో రుణాలు అందించడం జరుగుతుందని,మహిళలు పొందుతున్న రుణాలచే ఆర్థికంగా ఎదిగేందుకుగాను, కుటుంబాల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సదుద్దేశంతో వెబ్ హబ్ ద్వారా వ్యాపారాలు చేసుకునే విధంగా శిక్షణతో పాటుగా మెలకువలను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాల ద్వారా ఉత్పత్తి రంగంలో రాణించి, తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొనిఆదాయాన్ని సమకూర్చుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో వ్యాపారాలు చేసుకుంటూ ముందుకు వెళ్తూ గౌరవంగా బతికేలా తమ చొరవ చూపాలని ఆయన సూచించారు. డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా సంవత్సరానికి 610 కోట్ల రూపాయల రుణాలు అందించడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకొని మహిళలు వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు.




వరల్డ్ బ్యాంక్ మరియు కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ శిక్షణ ద్వారా మహిళలు వ్యాపారాలు నిర్వహించుకొని ఆదాయపరంగా ఎదిగేందుకు ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని ఆయన తెలిపారు. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పారిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. వీ హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ మాట్లాడుతూ... టెక్స్ టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పత్తుల తయారీ, హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాల పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ శ్రీ ఊహ, పరిశ్రమల శాఖ జిఎం మహేశ్వర్, వీ హబ్ ప్రాజెక్ట్ మేనేజర్ తాజ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్, అడిషనల్ డిఆర్డిఓ నర్సింలు, మెప్మ పీడి రవి కుమార్, డిపిఎం కొమరయ్య, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జానకి, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ ఇంటర్ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లపై అదనపు కలెక్టర్ సమీక్ష

## వారం రోజుల్లోనే పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలి - రాధిక గుప్తా



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12):**
జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ఇంటర్ విద్యార్థుల స్కాలర్‌షిప్ దరఖాస్తులు త్వరితగతిన ఆన్‌లైన్‌లో పూర్తి చేసి, ఫేస్ రికగ్నైజేషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) ద్వారా డిజిటల్ కీ అప్‌డేట్ చేయాల్సిందేనని అదనపు కలెక్టర్ రాధిక గుప్తా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్‌కు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలాల వారీగా ప్రతి కాలేజీలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై విచారణ జరిపి, వారం రోజుల్లోనే ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. డిజిటల్ థీమ్ విధానాన్ని విజయవంతం చేయడంలో అందరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

ప్రిన్సిపల్స్ తెలియజేసిన వివరాల ప్రకారం, కొంతమంది వలస విద్యార్థులు హాజరు శాతం తక్కువగా ఉండటం, ఎస్ఎస్‌సి మెమోలోని వివరాలు ఆధార్‌తో సరిపోకపోవడం, డ్రా బాక్స్‌కు పంపడంలో జాప్యం కావడం వంటి కారణాలతో పెండింగ్‌లు పెరుగుతున్నాయి. వీటిని తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ రాధికా స్పష్టం చేశారు.

అంతేకాక, ప్రతి జూనియర్ కాలేజీలో ఉత్తీర్ణత శాతం 80 శాతానికి తగ్గకుండా ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రిన్సిపల్స్‌కు ఆదేశాలు ఇచ్చారు. కళాశాలల్లో త్రాగునీరు, విద్యుత్, ఫ్యాన్స్, డ్రైనేజీ, విండోస్ మరమ్మతులు, వాటర్ లీకేజీ వంటి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి యం. కిషన్, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి జి. వినోద్‌కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12):**
యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఫ్యాషన్స్ మెన్స్, లేడీస్, కిడ్స్ వేర్ నూతన దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత ప్రభుత్వ ఉద్యోగాల గురించి ఆలోచించకుండా స్వయం శక్తితో ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మ్యకల యాదయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు వెన్నచెడు రాజు, సీనియర్ నాయకులు అన్నసారం శ్రీశైలం, బోయిని భీమయ్య, ఓబిసి మోర్చ మండల అధ్యక్షులు మహేష్, శక్తి కేంద్ర ఇన్చార్జి బాయికాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి..



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12):**
మహిళలకు ఉచితంగా కుట్టుమిషను సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్బిఐ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఉమ్మడి జిల్లా సంస్థ సంచాలకులు మహ్మద్ ఆలీ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికారాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాలలోని మహిళలందరికి ఉచితంగా కుట్టుమిషన్లు నేర్పించడం జరుగుతుందని ఆసక్తిగల మహిళలు 8500165190, 9550606019 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ నెల 15వ తేది నుండి శిక్షణ కార్యక్రమం ప్రారంభమౌతుందని 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలలోపు మహిళలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# అగ్నిప్రమాధ నివారణపై అప్రమత్తతో వ్యవహరించాలి



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12):**
అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఏవిధంగా స్పందించాలనేది ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని అగ్నిమాపక శాఖ ఎస్ఐ సేవ్యా నాయక్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్‌లో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఆ క్షణం స్పందించి మంటలు ఆర్పేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏదైనా పరిశ్రమలో మంటలు చెలరేగుతున్న సందర్భంలో అప్పటికప్పుడు మంటలను చల్లార్చేందుకు అక్కడ ఉన్న వస్తువుల ద్వార మంటలను ఆర్పాలని అగ్నినివారణ వస్తుసామాగ్రి లేని సందర్భంలో దగ్గరలో ఉన్న నీటివనరులను ఉపయోగించి మంటలను ఆర్పాలని అన్నారు. ఎక్కడైనా అగ్నిప్రమాదం సంభవిస్తే 101 లేదా 100 నంబరును సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వసతిగృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12):**
వసతిగృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కుల్కచర్ల మెడికల్ అసిస్టెంట్ వెంకట్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్పూర్ గ్రామంలోని ప్రభుత్వ మాడల్ స్కూల్ వసతిగృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వసతి గృహాలలో విద్యార్థులు స్వచ్ఛతను పాటించేలా చూసుకోవాలని అదేవిధంగా వసతిగృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వాతవరణ మార్పుల వల్ల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్న నేపథ్యంలో మనం శుభ్రతను పాటించి ఇతరులకు సూచించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మాణం చేసుకోవాలి

## -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె రాములు గౌడ్



కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 12): ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మాణం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకంల రాములు గౌడ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో చీలం మమత, చీలం సువర్ణల ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి స్లాబ్ నిర్మాణపు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ కొందుర్గు మండల కేంద్రంలో 90 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, వాటిలో 59 ఇండ్లు బేస్‌మెంట్ లేవల్ పూర్తి అయ్యాయని, లెంటల్ లెవల్ వరకు 10 ఇండ్లు నిర్మాణం పూర్తి కాగా, రెండు ఇందిరమ్మ ఇండ్లకు స్లాబ్ నిర్మాణపు పనులను ప్రారంభించినట్లు వివరించారు. బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్దిదారులకు మొదటి విడితగా లక్ష రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయని, లెంటల్ లెవల్ వరకు నిర్మాణం చేసుకున్న లబ్దిదారులకు రెండో విడిత డబ్బులు త్వరలోనే వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో లబ్దిదారులు మమత, సువర్ణ, రాజు, నాయకులు ఈరాపురం బుచ్చయ్య గౌడ్, గుండుమళ్ల సుదర్శన్ గౌడ్, శ్రీలక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం ఛైర్మెన్ చేవెళ్ల కృష్ణయ్య, మొగల్‌గిద్ద వేణుగోపాల్ గౌడ్, పర్వాతాపురం రాజు గౌడ్, పుర్ర రమేష్, అనంతరాములు గౌడ్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు రఘుకు మాజీ జెడ్పిటిసి దంపతుల పరామర్శ



ఫరూఖ్‌నగర్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 12): ఇటీవల ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టు రఘును కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు పరామర్శించారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని ఆయన నివాసానికి వచ్చిన మాజీ జెడ్పిటిసి దంపతులు ప్రమాదానికి కారణమైన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రమాదాలు జరిగినపుడు మానసిక స్థైర్యం కోల్పోకూడదన్నారు. వృత్తి రిత్యా జర్నలిస్టులకు ఎన్నో ఒత్తిడిలు ఉన్నాగాని వాహనాలపై ప్రయాణం చేసే సమయంలో జాగ్రత్తగా మసులు కోవాలన్నారు. ఆ భగవంతుడి ధయతో పెద్ద ప్రమాదం తప్పిందని జర్నలిస్టు రఘు త్వరగా కోలుకోవాని వారు ఆకాంక్షించారు.

# ఘనంగా సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి వేడుకలు



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12) సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్వర్గీయ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి వేడుకలు కందుకూరు మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆఫీసులో శుక్రవారం పార్టీ మండల కార్యదర్శి బుట్టి బాల్రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు దుబ్బాక రామచందర్, మండల కార్యదర్శి బుట్టి బాలరాజ్ మాట్లాడుతూ... సీతారామయ్య ఏచూరి బడుగు బలహీన వర్గాల కోసం పీడిత ప్రజల విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో అంచలంచలుగా ఎస్ఎఫ్ఐ నాయకుడిగా ఎదిగారని అన్నారు. భారతదేశంలో పేద ప్రజల అభ్యున్నతి కోసం కమ్యూనిస్టు పార్టీని నిర్మించడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారని గుర్తు చేశారు. మన దేశంలోనే కాక నేపాల్, శ్రీలంక లాంటి దేశాలు కమ్యూనిస్టు ప్రభుత్వాలు ఏర్పాటు కోసం ఆయన కృషి చేశాడన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలను ఏకం పెట్టడంలో ఆయనకు ఆయన సాటి ప్రపంచ నాయకుల్లో గుర్తింపు పొందిన ప్రపంచ మేధావి గా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. భారత దేశంలో తాడిత, పీడిత ప్రజలకు అండగా ఆయన ఎన్నో పోరాటాలు నిర్వహించారని, అలాంటి మేధావి మన మధ్యన లేకపోవడం తీరనిలోటని ఆయన ఆశయ సాధన కోసం కంకణ బద్దులై ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు శ్రీనివాస్, నరసింహ, పోల్కం కాళిదాస్, గండు నరసింహ, ఆశ వర్కర్లు సరస్వతి, ముంతాజ్ బేగం, శ్రీలత, అనిత, అండాలు, సంధ్య, చంద్రకళ సిఐటియు నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్‌లో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటుచేయాలి

▶▶ పేదలకు ప్రభుత్వాసుపత్రి అందుబాటులో లేక ప్రైవేటును ఆశ్రయించి ఇబ్బందులు పడుతున్నారు : బిజెపి దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నింగ్యారి యాదగిరి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12): కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రి అందు బాటులో లేక పేద, మధ్యత రగతివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు బిజెపి దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, మక్తమాధారం మాజీ వార్డుసభ్యులు నింగ్యారి యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు. 24 గ్రామపంచాయతిలు కలిగిన కడ్తాల్ మండలంలో అత్యధికంగా పేద వర్గానికి చెందిన ప్రజలే ఉన్నారని, ఇటీవల మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి విషజ్వరాల బారినపడ్డ పేదలు ప్రభుత్వాసుపత్రి అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటును ఆశ్రయించి వేల రూపాయలు ఖర్చుచేసుకున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు శుక్రవారం నింగ్యారి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కడ్తాల్ మండల పేదల ఆరోగ్య పరిరక్షణ, ఇబ్బందులను గుర్తించి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవచూపి కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టాలని నింగ్యారి యాదగిరి కోరారు.

# సమాజ మార్గదర్శకులు గురువులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి






ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12) : సమాజ మార్గదర్శకులు గురువులని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ మండలాల నుంచి సుమారు 30 మంది ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సమాజాన్ని సన్మార్గంలో నడిపించేవారని సూచించారు. ఉపాధ్యాయునిగా పనిచేసి భారత దేశానికి రాష్ట్రపతిగా సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి చేసిన సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపి వారి జీవితాలలో బంగారు బాటలు వేసిన ఉపాధ్యాయుల స్థానం చాలా గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పాండు, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ చెన్న కిషన్ రెడ్డి, జోన్ ఛైర్మన్ లింగయ్య, క్లబ్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు బాలకృష్ణ, వందేమాతరం ఫౌండేషన్ ఛైర్మన్ మాధవరెడ్డి, జిల్లా ఛైర్మన్ యాదయ్య, ప్రోగ్రాం ఛైర్మన్ సుధీర్ రెడ్డి, చంద్రశేఖర్, రమేష్, క్లబ్ సభ్యులు కొండల్ రెడ్డి, పాండురెడ్డి, మధు, సత్యం,మధుసూదన్ రెడ్డి, పిఆర్వో పాష, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

## – కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు12): ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో బి.ఎ.,బి.కాం., బిఎస్సి లైఫ్ సైన్స్, బిఎస్సి ఫిజికల్ సైన్స్ కోర్సులలో మిగిలిన సీట్స్ కొరకు స్పాట్ అడ్మిషన్స్ లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేష్ తెలిపారు. శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిగ్రీ అడ్మిషన్స్ కోరే విద్యార్థులు ఈ నెల 15,16 తేదీలలో స్థానిక విద్యార్థులకు, 18,19 వ తేదీలలో స్థానిక, స్థానికేతర విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలోని రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని , ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు స్పాట్ అడ్మిషన్లలో స్కాలర్ షిప్ సౌకర్యం లేదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ తెలియచేశారు. ★స్పాట్ అడ్మిషన్స్ కొరకు తీసుకురావలసినవి 1. దోస్త్ డిగ్రీ అడ్మిషన్స్ కోసం రూ.425 ఫీజు చెల్లించి క్రింద తెలియచేసిన సర్టిఫికెట్లతో (అన్ని ఒరిజినల్స్ – జిరాక్స్ సెట్)2. టి.సి3. ఇంటర్ మెమో 4. ఎస్ఎస్‌సి మెమో 5 బోనాఫైడ్ సర్టిఫికెట్ 6 ఆదాయ సర్టిఫికెట్ 7. కుల సర్టిఫికెట్ 8.ఆధార్ కార్డు9 .పాసు ఫోటో సైజ్ కలరు ఫోటోలు (2) దోస్త్ డిగ్రీ అడ్మిషన్స్ కోసం 9440447737, 7702923044 నెంబర్లను సంప్రదించగలరు.

# జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి



టిడబ్ల్యూజెఎఫ్ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12) : ప్రతినిత్యం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ప్రజా సమస్యలపై పోరాడుతున్న జర్నలిస్టుల సంక్షేమాన్నికి రాష్ట్ర ప్రభుత్వం కట్టబడి ఉండాలని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయడానికి ఈనెల 26న మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కందుకూరు మండలంలోని శుభం గార్డెన్ లో నిర్వహించే బహిరంగ సభ కరపత్రాన్ని శుక్రవారం రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ చేతుల మీదుగా తన నివాసంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతిరోజు జర్నలిస్టులు ప్రచురించి వివిధ సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు చేరవేస్తున్నారని అన్నారు. తప్పులు చేసే అధికారులను నేతలను వెన్ను తట్టి దిశా నిర్దేశం చేసే జర్నలిస్టులకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు చంద్రశేఖర్, అమంగల్ బ్లాక్ సమన్వయ కమిటీ అధ్యక్షులు యూనుసు, సమన్వయ కమిటీ ఉపాధ్యక్షులు కాడిగే. చంద్రకుమార్, బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్, గౌరవ అధ్యక్షులు రాచాలపల్లి నరసింహ, ఉపాధ్యక్షులునాయకులు చప్పిడి తిరుపతి, ఉప్పల చాటబుల్ ట్రస్ట్ సభ్యులు తావుర్య నాయక్, విజేందర్ రెడ్డి, బుచ్చిబాబు, శివకుమార్, వీరన్నపల్లి రఘుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సూర్ రెడ్డి శ్రీనివాసరెడ్డికి సతీ వియోగం

## నివాళ్ళు అర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12):జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సతీమణి, సూర్ రెడ్డి రాధిక అనారోగ్య కారణాల వలన శుక్రవారం ఉదయం పరమపదించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హుటాహుటిన జల్ పల్లి గ్రామానికి వెళ్లి సూర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సతీమణి పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శోకసంద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను గుండెకు హత్తుకొని పరామర్శించి, ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి పిల్లల చదువుల గురించి వాకబు చేసి వారికి ధైర్యం చెప్పి ఓదార్చారు.

# ఇందూరు -పెద్దేముల్ తండా రోడ్డును సర్వే చే యించండి సార్

- ప్రభుత్వ స్థలంను గుర్తించి రోడ్డు మార్గం చూయించాలి
- పెద్దేముల్ తహసీల్దార్‌కు ఇందూరు రైతుల వినతి



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12)ః** ఇందూరు - పెద్దేముల్‌తండా రోడ్డును, పాణాదిని సర్వే చేసి రోడ్డు మార్గం చూయించాలని శుక్రవారం పెద్దేముల్ మండల ఇందూరు గ్రామ రైతులు ఎమ్మార్వో కార్యాలయం వద్ద తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్‌కు వినతి పత్రం అందచేశారు. ప్రస్తుతం రోడ్డు మార్గం, పాణాధి మూసుక పోవడంతో వర్షాకాలంలో పంట పోలాలకు, మండల కేంద్రంకు వెళ్లాలన్న నానా ఇబ్బందులు తప్పడం లేదని, ఈ విషయాన్ని గతంలో పాలకులకు, అధికారులకు విన్న వించిన సమస్య పరిష్కారం కాలేదని వెంటనే పాలకులు, అధికారులు స్పందించి ఇందూరు- పెద్దేముల్ తండా రోడ్డును సర్వే చేసి న్యాయం చేయాలని ఇందూరు గ్రామ రైతులు సుకుమార్, బాస్కర్, ప్రకాశం, చంద్రప్ప, ఆంజప్ప, శ్రీను, వెంకట్, మొగులప్ప, ప్రశాంత్, సైదప్పతో పాటు పలువురు రైతులు తహసీల్ధార్‌కు వినతి ప్రతం అందచేసి సమస్యలు తెలియచేశారు. గత ప్రభుత్వంలో కూడ ఇందూరు- పెద్దేముల్‌తండా నూతన రోడ్డుకు గతంలో సంబందిత అధికారులు రోడ్డును పరిశీలించడం జరిగిందన్నారు.ఇప్పటి కైన ప్రభుత్వం స్పందించి వెంటనే పాణాధిని, రోడ్డును సర్వే చేసి రోడ్డు పనులు పూర్తి చేస్తే మండల కేంద్రంతో పాటు పంట పోలాలకు వెళ్లే రైతులకు ఎంతో న్యాయం జరుగుతుందని రైతులు అంటున్నారు. ప్రస్తుతం పోలాలకు వెళ్లాలన్నా ఇతర పంట పోలాల నుండి వెళ్లడం జరుగుతుందని పలువురు రైతులు తెలియచేశారు.వెంటనే స్పందించి పెద్దేముల్ తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్ పది రోజుల్లో మండలానికి కొత్త సర్వేయర్‌లు వస్తున్నారని, వారితో సర్వే చేయించి సమస్య తీరుస్తామని తహసీల్ధార్ హామీ ఇవ్వడంతో రైతులు అక్కడి నుండి వెళ్లిపోయారు.

# తాండూరు పట్టణ అభివృద్ధి కోసం ప్రణాళికలతో విధులు నిర్వహించాలి...

- మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి




**తాండూరు ,మేజర్ న్యూస్( సెప్టెంబర్ 12):** తాండూరు పట్టణ అభివృద్ధి కోసం అధికార యంత్రాంగం ప్రణాళికలతో విధులు నిర్వహించి అభివృద్ధిని సాధించాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నాడు ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన అధికారులతో ముఖాముఖిగా మాట్లాడారు. మున్సిపాల్టీలోని వివిధ వార్డులలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యల గురించి ఆయన ఆరాతీశారు.

మంచినీటి సరఫరా,విధి దీపాలు,చెత్త సేకరణ,డ్రైనేజీ వ్యవస్థపై తెలుసుకున్నారు.సంక్షేమ పథకాల అమలుపై ప్రజల నుంచి వస్తున్న ఆదరణ, పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యల గురించి తెలుసుకున్నారు.వార్డులల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు కాంట్రాక్టర్‌లతో కలిసి సమన్వయంగా ఉంటూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ అభివృద్ధి కోసం అదనపు నిధులు తెస్తానని,తాండూరు పట్టణ అభివృద్ధే తమ లక్ష్యం అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వైస్ ఛైర్మెన్ రవి గౌడ్, తాండూరు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బాల్ రెడ్డి తోపాటు పలువురు అధికారులు,నేతలు పాల్గొన్నారు.

# ప్రతి గర్భిణిని హై రిస్క్ కేసుగా గుర్తించి చర్యలు తీసుకోవాలి - డాక్టర్ సీ. ఉమాగౌరి

### ... మాతృ మరణాల నివారణపై జిల్లా ఆరోగ్య శాఖ సమీక్ష



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,
మేజర్ న్యూస్, (సెప్టెంబర్, 12): జిల్లాలో మాతృ మరణాలు జరగకుండా వైద్యులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. సీ.ఉమాగౌరి స్పష్టం చేశారు. ఆమె అధ్యక్షతన జిల్లా మాతృ మరణాల ఉప కమిటీ సమావేశం శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగింది.

2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో నమోదైన మూడు మాతృ మరణాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన మాతృ మరణాలపై వైద్య సమాచారం, హెల్త్ వర్కర్ల నివేదికలు, ఆసుపత్రుల్లో అందించిన సేవల వివరాలు సమీక్షించారు.

మాతృ మరణాల కారణాలు, అవి నివారించదగ్గవా? అన్న అంశాలపై లోతైన చర్చ సాగింది. సంబంధిత పీహెచ్‌సీల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా డా. ఉమాగౌరి మాట్లాడుతూ, "ప్రతి గర్భిణి మొదటి కాన్పును హై రిస్క్ కేసుగా పరిగణించి బర్త్ ప్లానింగ్ చేయాలి. రక్తహీనత, హై బీపీ వంటి సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి ఉన్నత స్థాయి ఆసుపత్రులకు రిఫెరల్ చేయాలి. ఎమర్జెన్సీ ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యాన్ని సమయానికి వినియోగించాలి" అని సూచించారు.

భవిష్యత్తులో మాతృ మరణాలు జరగకుండా ప్రతి స్థాయిలోని వైద్య సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలని ఆమె ఆదేశించారు.

ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓలు కీసర డివిజన్ డా. సత్యవతి, మల్కాజిగిరి డివిజన్ డా. గీతా, ప్రోగ్రాం అధికారి డా. మల్లీశ్వరి, గైనకాలజిస్ట్ డా. స్వర్ణలత, పీహెచ్‌సీ వైద్యాధికారులు, సూపర్వైజర్లు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# వ్యక్తిపై దాడి కేసులో జైలు శిక్ష, జరిమానా...

**కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 12):**
వ్యక్తిపై దాడి కేసులో ఒకరికి జైలు శిక్ష, జరిమానాతో పాటు మరో ఏడుగురికి జరిమానా విధిస్తూ కొడంగల్ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి శ్రీరామ్ తీర్పునిచ్చినట్లు ఎస్సై జీవీ.సత్యనారాయణ తెలిపారు. ఎస్సై తెలిపినవివరాల మేరకు..ఏప్రిల్ 15, 2019న కొడంగల్ మండలంలోని పర్సాపూర్ గ్రామానికి చెందిన బండి సాయప్ప కూతురి పెళ్లి సంబంధాలను అదే గ్రామానికి చెందిన బేరకోటి మల్లప్ప చెడగొడుతున్నాడనే అనుమానంతో బండి సాయప్ప ఇనుప రాడ్‌తో దాడి చేశాడు. ఈ ఘటనలో సాయప్పకు మద్దతుగా అబ్బులప్ప, తిరుమలప్ప, బొట్టు తిరుమలప్ప, బొట్టు సాయప్ప, అబ్బులప్ప, బొట్టు మల్లమ్మ, హన్మమ్మలు దాడికి పాల్పడ్డారు. మల్లప్పకు గాయాలు కావడంతో ఆయన సోదరుడు బేరకోటి సాయప్ప కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై శేఖర్‌గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చార్జీ షీట్‌ను కొడంగల్ మున్సిఫ్ కోర్టులో సమర్పించగా వాదోపవాదాలు విన్న న్యాయమూర్తి శ్రీరామ్ శుక్రవారం బండి సాయప్పకు 3 సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, రూ.500 జరిమానాతో పాటు మిగతా ఏడుగురికి రూ.500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఎస్సై తెలిపారు. నేరస్తులకు శిక్ష పడటంలో కోర్టు కానిస్టేబుల్ రమేశ్, ప్రస్తుత ఎస్సై జీవీ.సత్యనారాయణ కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు.

# ఘనంగా మిలాద్-ఉన్-నబీ ర్యాలీ



**కొడంగల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 12):** మిలాద్-ఉన్-నబీ (మొహ్మద్ ప్రవక్త జన్మదినం)ను పురస్కరించుకొని శుక్రవారం కొడంగల్ పట్టణంలో ముస్లిం మైనారిటీ సోదరులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక జామే మస్జీద్ నుంచి వినాయక చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. చౌరస్తాలో ముస్లిం మత పెద్దలు, మైనారిటీ నాయకులు మిలాద్-ఉన్-నబీ సందేశం ఇచ్చారు. అనంతరం పోలీస్‌స్టేషన్ సమీపంలోని మహిమూబ్ సుభానీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు, ఫాతీయా కార్యక్రమం నిర్వహించారు.

# రైతులు యూరియా దొరకడం లేదని ఆందోళన చెందవద్దు...

### ఏవో జయ శంకర్



**మోమిన్ పేట్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్12):**
రైతులెవరు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ శాఖ అధికారి జయశంకర్ రైతులకు సూచించారు. శుక్రవారం నాడు మోమిన్ పేట్ మండల పరిధిలోని మేక వనం పల్లి, మోమిన్ పెట్ సొసైటీలలో నిలువ ఉంచిన యూరియా బస్తాల నిల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులెవరు యూరియా విషయంలో ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి జయశంకర్ అన్నారు. రైతులందరికీ అవసరమైన యూరియాను సొసైటీలతోపాటు, ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులలో కూడా నిలువలు ఉండాలని అవసరమైన రైతులు భూమి పాసుబుక్. ఆధార్ కార్డు జిరాక్సులు తీసుకువచ్చి తీసుకోవచ్చని అన్నారు. మేకవనంపల్లిలో 150 సంచులు యూరియా, మోమిన్ పెట్ లో 100 సంచుల యూరియా అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. అవసరమైతే మరి రెండు లారీల యూరియాను తీసుకువచ్చి రైతులకు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ఎవరు కూడా రైతులు యూరియా దొరకడం లేదని ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో బాలకృష్ణ, శేఖర్, ఏఈవోలు పెంటయ్య, చంద్రిక, సిబ్బంది యాదయ్య, రమేష్, కృష్ణ,రైతులు పాల్గొన్నారు.

# వేద శాస్త్ర సభలో ఘనంగా 9వ చతుర్వేద సదస్సు

● పట్టాలు అందుకున్న 500 మంది వేద విద్యార్థులు
● వేద సదస్సులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి
- అధ్యక్షుడు రాధాకృష్ణ శర్మ ● వేద సంప్రదాయాల
పరిరక్షణకు కృషి చేయాలి - హరీష్ రావు






**శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 12):** శృంగేరి ఉభయ జగద్గురువుల ఆశీర్వాదంతో తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్ధక సభ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామభద్ర క్షేత్రంలో శుక్రవారం 9వ చతుర్వేద సదస్సు వైభవంగా జరిగింది. సభను శ్రీరామభద్ర క్షేత్ర వ్యవస్థాపక అధ్యక్షులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా వేద, శాస్త్ర, స్మార్త పరీక్షలకు పలు రాష్ట్రాల నుండి విచ్చేసిన సుమారు 500 మంది వేద విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి ఘనంగా పట్టాలు అందజేశారు. వేద పరిరక్షణ కోసం నిరంతరం ఇలాంటి సభలను నిర్వహిస్తున్నామని సభ అధ్యక్షుడు రాధాకృష్ణ శర్మ, కార్యదర్శి రాఘవ శర్మ, కోశాధికారి రాచర్ల రవిచంద్ర శర్మ వివరించారు.

ఈ సందర్భంగా,సభ అధ్యక్షుడు రాధాకృష్ణ శర్మ మాట్లాడుతూ – ప్రతి ఏటా వేద శాస్త్ర ప్రవర్ధక సభల నిర్వహణకు 30 నుండి 50 లక్షల వరకు వ్యయం అవుతుందని తెలిపారు. ఇలాంటి సదస్సులు మరింత విస్తృతంగా జరగాలంటే ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అలాగే, తెలంగాణ రాష్ట్రం నుండి ఎక్కువ మంది వేద పండితులు తయారవ్వాలంటే వేద శాస్త్ర సభలను దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలోనే నిర్వహించాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ – వేదాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల మూలస్తంభాలు అని, సమాజ నిర్మాణంలో వేద జ్ఞానం అమూల్యమైనదని పేర్కొన్నారు. ఇలాంటి వేద సదస్సులు మరింతగా జరిగి యువతలో ఆధ్యాత్మిక చైతన్యం పెరగాలని ఆకాంక్షించారు. వేద విద్యార్థులు పట్టాలు పొందడం గర్వకారణమని, తెలంగాణను వేద విద్యకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హరీష్ రావు హామీ ఇచ్చారు.

# బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

● బాల్య వివాహాలతో అమ్మాయిపై దారుణమైన ప్రభావం
● బాల్యవివాహాలతో తీవ్రమైన అనర్థాలు
● సాధన ఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ రమేశ్ యాదవ్

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12)**: సమాజంలో బాల్యవివాహాలను నిర్మూలించేందుకు అన్ని మతాల పెద్దలు కృషి చేయాలని సాధన ఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ రమేశ్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ పరిధిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం, జిల్లా కేంద్రంలోని పలు మస్జీదుల్లో పురోహితులు, ఖాజీలతో బాల్య వివాహాల నిర్మూలనలో భాగంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ రమేశ్ యాదవ్ మాట్లాడుతూ.. బాల్య వివాహాల రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా 39 దేశాల్లో ప్రతిజ్ఞ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో బాల్యవివాహాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని తెలిపారు. బాల్యవివాహాలు చేయడం ద్వారా అమ్మాయిల జీవితంపై దారుణమైన ప్రభావం ఉంటుందని తెలిపారు. బాల్య వివాహం చేయడంతో కొంతమంది నిరక్షరాస్యులుగా మారిపోతున్నారని, అంతేకాకుండా హింసకు గురై మానసిక




ఆరోగ్యం దెబ్బతింటుందని చెప్పారు. ముఖ్యంగా ప్రసూతి, శిశు మరణాలు పెరిగిపోతున్నాయని వెల్లడించారు. బాల్య వివాహాలను నిర్మూలించేందుకు పురోహితులు, పాస్టర్లు, ఖాజీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ జిల్లాను బాల్యవివాహాల రైతు జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నర్సింహులు, జి.రమేష్, రోజా, పురోహితులు, ఖాజీలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణకై నేడు ఐక్యతా ఫౌండేషన్ హెల్త్ క్యాంప్

● మాడ్గుల, ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల జర్నలిస్టులంతా హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి
: ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నేత సుంకిరెడ్డి



**మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12):** ప్రజలు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తూ సమాజాభ్యుధయానికి పాటుపడుతున్న జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణకై ఐక్యతా ఫౌండేషన్, వన్ మెడి హబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం హెల్త్ క్యాంపును ఏర్పాటుచేస్తున్నట్లు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. ఆమనగల్లు ఐక్యతా ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసే ఈ క్యాంప్ ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిబిరానికి మాడ్గుల మండలంతో పాటు ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు చెందిన జర్నలిస్టులు, వారి కుటుంబీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈమేరకు శుక్రవారం సుంకిరెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ హెల్త్ క్యాంపు వివరాలను వెల్లడిస్తూ అనునిత్యం ప్రజా సమస్యలను వెలికితీసే క్రమంలో జర్నలిస్టులు తమ ఆరోగ్య సంరక్షణ పట్ల శ్రద్ధ వహించాలన్న ఉద్ధేశ్యంతో వన్ మెడి హబ్ సహకారంతో ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో ఉచితంగా కిడ్నీ, గుండె, ఊపిరితిత్తుల వంటి మానవ శరీర ప్రధాన అవయవాల పనితీరుతో పాటు ముందస్తుగా వ్యాధులను గుర్తించి జాగ్రత్తలు పెంచేందుకు వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని కాంక్షించి ఐక్యతా ఫౌండేషన్ ద్వారా ఏర్పాటుచేస్తున్న హెల్త్ క్యాంపుకు ఆయా మండలాల జర్నలిస్టులంతా హాజరుకావాలని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి కోరారు.

## ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడితే
# ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు...
## తాసిల్దార్ అశోక్ కుమార్



**కీసర, మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 11):** ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కీసర తాసిల్దార్ అశోక్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం నాగారం లోని సర్వేనెంబర్ 83లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను జెసిబీ సహాయంతో రెవెన్యూ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ పరిరక్షణ తమ బాధ్యతని తెలిపారు. ప్రభుత్వ భూముల్లో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే వెంటనే తొలగించబడ తాయని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు.

# ప్రాణాలతో చెలగాటం



**గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12)** ఈసీ నదిలో ప్రమాదకరంగా చేపలను పడుతూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ప్రస్తుతం హిమాయత్ సాగర్ జలాశయం గేట్లు తేరవడంతో నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తుంది అని తెలిసి కూడా మూర్ఖంగా చేపలు పట్టడానికి వెళ్తున్నా కొంతమంది ప్రబుద్ధులు. గత కొన్ని రోజుల క్రితమే ఇంజనీరింగ్ చదువుకుని ఒక యువకుడు ఈసీ నదిలో సెల్ఫీలు దిగడానికి వెళ్లి ప్రవాహంలో కొట్టుకొని పోయి మృతి చెందాడు. ఈ ఘటన మరవక ముందే. సెల్ఫీల కొరకని చేపలు పట్టడానికి కొంతమంది ఆకతాయి ప్రవాహాల దగ్గరికి వెళ్తున్నారు. అలాంటి వారిని పోలీసులు నియంత్రించకపోతే మరొకరి ప్రాణం పోయే ప్రమాదం ఉంది అని స్థానికులు అంటున్నారు.

## సమాజాన్ని చైతన్య పరచడంలో
# జర్నలిస్టుల పాత్ర కీలకం
## - డీసీసీబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



**తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 12) :** సమాజాన్ని చైతన్య పరచడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం అని తెలంగాణ కో–ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ వైస్ ఛైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. ఈ నెల 26వ తేదిన మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు శుభం గార్డెన్‌లో నిర్వహించె తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభల పోస్టర్‌ను శుక్రవారం సత్తయ్య ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు సిలివేరు యాదగిరి, కార్యదర్శి పల్లాటిజగన్, సీనియర్ జర్నలిస్టులు బోడ మణి కుమార్, వెంకటేష్, క్రాంతి, శ్రీను, వెంకటేష్‌గౌడ్, కుమార్, లింగం, ఉపేందర్, కృష్ణ, మల్లేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను సాధించడం - నిజమైన నివాళి




బాలాపూర్ మేజర్ న్యూస్(సెప్టెంబర్ 12):సిపిఎం పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి, విప్లవ దీప్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్థంతి సందర్భంగా, బాలాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మీర్ పేట్ చౌరస్తా వద్ద ఘనంగా స్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కమిటీ సభ్యుడు దాసరి బాబు అధ్యక్షత వహించారు.ఆరంభంలో ఏచూరి చిత్రపటానికి సిపిఎం జిల్లా నాయకులు గోరెంకల నర్సింహ్మా, సిపిఐ బాలాపూర్ మండల కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, అలాగే సిపిఎం నాయకులు దాసరి బాబు, బి. ప్రకాశ్ రెడ్డి తదితరులు పూలమాలలు అర్పించి విప్లవ జోహార్లు సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన గోరెంకల నర్సింహ్మా... బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి, అట్టడుగు వర్గాల కోసం జీవిత మంతా అంకితం చేసిన నాయకుడు సీతారాం ఏచూరి. 1975 ఎమర్జెన్సీ సమయంలో జేఎన్‌యూ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడిగా, విద్యార్థులను సంఘటితం చేసి, ఆందోళనలతో అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీని తన పదవి నుంచి తప్పుకునేలా చేసిన మహానేత" అని కొనియాడారు.అదే సమయంలో నర్సింహ్మా దేశ రాజకీయాలపై గట్టి విమర్శలు గుప్పించారు. బిజెపి-ఆర్ఎస్ఎస్ హిందుత్వ ఎజెండాను ముందుకు తీసుకెళ్తూ, ముస్లింలు, క్రైస్తవులు, దళితులపై దాడులు పెంచుతున్నాయి. ఇది దేశ ఏకతను ధ్వంసం చేసే ప్రయత్నం" అన్నారు. జీఎస్టీ రేట్లు తగ్గించడం ప్రజలపై ప్రేమతో కాదు, బీహార్ ఎన్నికల లెక్కచూసే రాజకీయం మాత్రమే" అని పేర్కొన్నారు.
అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనబెట్టి మనుస్మృతిని అమలు చేయాలన్న ఆర్ఎస్ఎస్ ఉద్దేశ్యాన్ని అడ్డుకోవాలనీ ప్రజలందరూ సంఘటితం కావాలని వారు పిలుపునిచ్చారు.
అలాగే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైతే, పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి. ప్రకాష్ రెడ్డి, దాసరి బాబు, సుంకోజు యాదగిరి చారి, కిషన్, ఎన్. రాజు, నీలం వెంకయ్య, ధనంజయ, మల్లికార్జున్, జెటవత్ రెడ్యానాయక్, పాండు నాయక్, లక్ష్మారెడ్డి, శ్రీరాములు, టీవీకే రాజు, టీ. విజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
మతోన్మాదాన్ని రూపుమాపడం అదే కామ్రేడ్ సీతారాం ఏచూరి కి నిజమైన నివాళి" అని సిపిఎం నాయకులు ఏకగ్రీవంగా నిర్ణయించారు.

## బిజెపి సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డినీ పరామర్శ - "ఎల్లప్పుడు బిజెపి శ్రేణులు అండదండ"

బాలాపూర్ మేజర్ న్యూస్(సెప్టెంబర్12):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ లోకేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ , బిజెపి సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డిని ఆయన నివాసంలో పరామర్శించారు. కడ్తాల్ వాస్తవ్యులు, ప్రస్తుతం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్గూడ రామిడి మల్లారెడ్డి కాలనీలో నివసిస్తున్న మోహన్ రెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న సంగతి తెలిసిందే.ఈ సందర్భంగా బండి సంజయ్ తో పాటు మాజీ జాతీయ బి సి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ కూడ మోహన్ రెడ్డిని కలసి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం నూరిపోశారు. ఈ సందర్భనలో బిజెపి బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు, రామిడి వీర కర్ణరెడ్డి, మాజీ కార్పొరేటర్లు పసునూరి బిక్షపతి చారి, ప్రధాన కార్యదర్శులు, బిజెపి సీనియర్ నాయకులు, బీజేవైఎం నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.నాయకులు పలువురు మాట్లాడుతూ..మోహన్ రెడ్డి కృషి పార్టీకి ఎంతో విలువైనది. ఆయన త్వరగా



కోలుకోవాలి అనే ఆకాంక్షతో అందరం ఉన్నామన్నారు. బిజెపి శ్రేణులంతా ఆయనకు అండ దండ అని తెలిపారు.ఈ పరామర్శ కార్యక్రమం ప్రాంతీయంగా విశేష చర్చనీయాంశంగా మారిందనీ ఉందన్నారు.

# భ్రూణ హత్యలను నివారించినప్పుడే ఆడ పిల్లలను సంరక్షించేందుకు ఎంతో వీలుకలుగుతుంది-డా. అండెకార్ శ్రీనివాస్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నేటి సమాజంలో ఆడపిల్లల సంరక్షణ ఎంతో ప్రశ్నార్థకంగా మారిందని, సమాజానికి ఆడ పిల్లలే ఎంతో పట్టుగొమ్మలని,భ్రూణ హత్యలను నివారించినప్పుడే ఆడ పిల్లలను సంరక్షించేందుకు ఎంతో వీలుకలుగుతుందని మోర్డ్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు,సంఘ సేవకులు డా. అండెకార్ శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. ఆడ పిల్లల సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మధ్యాహ్నం శంషాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మోర్డ్ స్వచ్ఛంధ సంస్థ,రేషి క్లీనిక్ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. హిమబిందు అధ్యక్షతన ఆడ పిల్లల సంరక్షణ అవగాహన సదస్సు,ఉచిత హెల్త్ క్యాంపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలు సమాజంలో ఎంతో కీలక పాత్రను పోషిస్తున్నారని,నేడు ఆడ పిల్లలపట్ల చిన్నచూపును చూపడం సమాజానికే ఎంతో సిగ్గుచేటన్నారు. సమ సమాజం అభివృద్ధి చెందాలంటే ఆడపిల్లలను గౌరవించాల్సిన అవసరం ఎంతో ఉందని, భ్రూణ హత్యలనుకూడా పూర్తిగా నివారించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరు నడుంబిగించాలన్నారు. రాను రాను ఆడ పిల్లల సంఖ్య దేశంలో తగ్గుముఖం పట్టడం ఎంతో దురకృష్టకరమైందని,ఈ విషయంపై సమాజంలో చైతన్యం తీసుకురావల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రముఖ స్కిన్ స్పెషలిస్ట్ డా. దివ్య చందన ప్రసంగిస్తూ సమాజంలో ఆడపిల్లల పాత్ర ఎంతో కీలకమని,ఆడపిల్లల సంరక్షణకు ప్రతి ఒక్కరు శంఖారావం పూరించి,ఆడపిల్లలకు అండగా నిలిచి,ఆడ పిల్లల సంఖ్య తగ్గుముఖం పడకుండా సమాజంలో తగిన చైతన్యం తీసుకురావల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. సమాజానికి ఆడ పిల్లలే పట్టుగొమ్మలని,ఇంట్లో ఆడపిల్లలు లేకపోతే, ఆ ఇళ్లు బోసిగా కనిపిస్తోందన్నారు. ఆడ పిల్లలకు అండగా నిలిచేది మగ పిల్లలే కావడంతో, మనకు తల్లి,తండ్రి ఏవిధంగా మార్గదర్శకులుగా నిలుస్తారో, అదేవిధంగా ఆడ పిల్లలకు మగ పిల్లలుకూడ అండగా నిలిస్తే, ఆడపిల్లలను పూర్తిగా సంరక్షించినట్లు అవుతుందన్నారు. సినీ నటి,ప్రముఖ డెర్మాటాలాజీ నిపుణులు డా. లాక్ష్య నాయుడు మాట్లాడుతూ ఆడ పిల్లలు తాము అందంగా లేమని,నల్లగా ఉన్నామంటూ నిరాశకు గురికావద్దని,మన మనస్సు ఏప్పటికి స్వచ్ఛంగా ఉండాలన్నారు. ఆడ పిల్లలను సంరక్షించే బాధ్యతను మగ పిల్లలే తమ భుజస్కంధాలమీద ఉంచుకున్నప్పుడే,సమాజంలో ఆడ పిల్లలకు పూర్తి స్వేచ్ఛ లభిస్తుందన్నారు. ప్రముఖ సంఘ సేవకుడు,రాంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ,మిస్టర్ తెలంగాణ డా. గంజి మల్లేష్ ప్రసంగిస్తూ సమాజం తమకు ఏమిచ్చిందనికాదని,తాము సమాజానికి ఏమి చేశామో గుండెమీద చేయి వేసుకుని ఆలోచించాలన్నారు. తాను రాంపల్లి గ్రామ సర్పంచ్‌గా ఉన్నప్పుడు గ్రామాన్ని పూర్తిగా ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దానని,గ్రామ ప్రజల అవసరాలను పూర్తిగా తీర్చిదిద్దినందుకే,తన గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా,ఉత్తమ సర్పంచ్‌గా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి, తనను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఉత్తమ గ్రామ సర్పంచ్‌గా గుర్తించి, అవార్డును అందజేసిందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. హిమ బిందు మాట్లాడుతూ నేటి సమాజంలో ఆడ పిల్లలను సంరక్షించేందుకు చేయి చేయికల్పి చేయూతను ఇవ్వాలని,భ్రూణ హత్యలు ఆడ పిల్లల సంఖ్య తగ్గించేందుకు ప్రధాన కారణంగా నిలుస్తుందని ఆమె ఆవేదనను వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ ....... ఎస్. దుర్గా భవాని తమదైన శైలిలో ముఖ్య అతిథుల సందేశాలకు సరికొత్త భాష్యంను సమకూర్చి,వారిని ఎంతో ప్రశంసల్లో ముంచేత్తారు. అంతేగాక మోర్డ్ స్వచ్ఛంధ సంస్థ చేపడుతున్న పలు సామాజీక సేవలపట్ల ప్రత్యేకంగా డా. ఏ. శ్రీనివాస్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులందరిని శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఉచిత హెల్త్ క్యాంపును నిర్వహించగా, కళాశాల విద్యార్థినులను ప్రముఖ స్కిన్ స్పెషలిస్ట్,కాస్మోటాలాజీ వైద్య నిపుణులు ప్రత్యేకంగా వారిని పరీక్షించి, వారికి తగిన వైద్య సలహాలు,సూచనలు ఇచ్చి,దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ భాను ప్రకాష్‌తోపాటు వైద్య సిబ్బంది,కళాశాల అధ్యాపకులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పథకం పేద ప్రజలకు కొండంత అండ



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. తెలంగాణలో అమలవుతున్న సీఎంఆర్ఎఫ్ పథకం పేద కుటుంబాల ప్రజలకు కొండంత అండగా నిలుస్తుందని బోరబండ కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తాన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలో భాగంగా డివిజన్ పరిధిలోని ఎస్ఆర్టీనగర్‌కు చెందిన ఫాతామా బానుకు మెరుగైన చికిత్స నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన 2.5 లక్షల విలువ గల ఎల్ఓసీ లెటర్‌ను హబీబా సుల్తాన శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫాతిమా బాను అనారోగ్యంతో బాద పడుతు చికిత్స చేయించుకోలేని పరిస్థితిని తెలుసుకున్న బాబా ఫసియుద్దీన్ మంత్రి వివేక్ వెంకట్ స్వామికి పరిస్థితిని వివరించి బాధితురాలికి మెరుగైన చికిత్స అందడానికి అవసరమైన చర్యలు తీసుకున్నారు. బాబా కృషి ఫలితంగా ప్రభుత్వం మంజూరు చేసిన ఎల్ఓసీ లెటర్‌ను నేడు లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు హిదాయత్ ఖాన్, దేవేందర్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్రిస్థాన్‌కు స్థలం కుటాయించండి




ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. 36 బస్తీలు, 14 మజ్జీద్‌లకు చెందిన ముస్లీం కుటంబాలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కబ్రిస్థాన్ ఏర్పాటు సమస్యకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మజ్జీద్ కమిటీ సభ్యులు, మత పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు. బోరబండ డివిజన్ ఆజంనగర్‌లో గల మజ్జీద్ ఏ అమీన అబ్దుల్లా నసీర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 20 సంతవ్సరాలనుండి మత పెద్దలు చేస్తున్న కబ్రిస్థాన్ ఏర్పాటు ప్రయత్నం నేటికి కార్యరూపం దాల్చకపోవడం మా అందరిని ఎంతో బాధిస్తుంది. ఆ నాటి నుండి ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు వస్తున్నారు హామీలు ఇస్తున్నారు. మేము సైతం సంబంధిత శాఖ మంత్రులు, అధికారుల చుట్టు తిరిగి అలసిపోయాము. ఎన్నో ముస్లీం కుటుంబాలు ఎదుర్కుంటున్న కబ్రిస్థాన్ ఏర్పాటు సమస్యకు వెంటనే పరిష్కారం లభించేవిధంగా నిర్థిష్ట ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కబ్రిస్థాన్ ఏర్పాటుకు స్థలం కేటాయించేంతవరకు మా పోరాటం ఆగదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మజ్జీద్ సదర్ మునీర్ ఖాన్‌తో పాటు 13 మజ్జీద్‌ల సదర్లు, బోరబండ డివిజన్ కబ్రిస్థాన్ కమిటీ సభ్యులు యండి.ఉస్మాన్, సిరాజుద్దీన్, ఖరీం, షంషీర్, ముఖరం, షరీఫ్, జహంగీర్ ఖాన్, మోహిజ్, అబుజర్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీ జననోత్సవ కార్యక్రమానికి కూన శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 131 కుత్బుల్లాపూర్ డివిజన్, పద్మనగర్ ఫేస్-2 సెయింట్ మేరీ సిరో-మలబార్ కాథలిక్ చర్చి సభ్యులు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను కలిశారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన నిర్వహించే సెయింట్ మేరీ జననోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమలో బ్లాక్ ఎ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ గౌడ్, పులి సందీప్ గౌడ్, ఫాదర్ మణు, మిస్టర్ లేజీ, మిస్టర్ జర్జ్, మిస్టర్ జోమీ తదితరులు పాల్గొన్నారు..